# పునాదుల్లోనే ప్రాధాన్యతా భవనాలు



**ఏలూరు జూన్ 16 పెన్‌పవర్ :** పెదపాడు మండలంలోని తోటగూడెం పంచాయితీ పరిధిలోని రైతు సేవా కేంద్రం ,పంచాయితీ భవనాలు ఏళ్లు గడుస్తున్నా పునాదులకే పరిమిత మయ్యాయి.గ్రామీణ ప్రాంత వాసులకు సేవలు అందించేందుకు నిర్మించ తలపెట్టిన నిర్మాణాలు ఆదిలోనే ఆగిపోయాయి.ప్రస్తుతం ఆప్రాంతంలో ముళ్లపొదలు కప్పేశాయి.సంభందిత అధికారులు చొరవ చూపి నిర్మాణాలు తిరిగి కొనసాగేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

పెన్ పవర్
పోలవరం - ఏలూరు
తూర్పుగోదావరి - పశ్చిమ గోదావరి

## పశువులకు ఆరోగ్య భద్రత-విస్తృతంగా టీకాలు





**ఏలూరు జూన్ 18 పెన్ పవర్ :**పాడి రైతులకు కూటమి ప్రభుత్వం నెన్నుదన్నుగా నిలుస్తోంది.పశువులకు అనారోగ్య సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక దృష్టి సారించింది.ఆదాయం సమకూర్చే పశువులకు గొంతు వాపు వ్యాది రాకుండా పశు సంవర్దక శాఖ అధ్వర్యంలో ముందస్తు చర్యలో భాగంగా మే ,జూన్,జూలై నెలల్లో పెదపాడు మండలం వసంత వాడ గ్రామంలో జూన్ 1 నుండి నెల రోజులు పాటు వ్యాక్సినేషన్ కార్యక్రమాలు గ్రామాల్లో విస్రృతంగా చేపట్టేందుకు శ్రీకారం చుట్టారని పెదపాడు మండలం వసంత వాడ వెటర్నరీ డిస్పెన్సరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ ముమ్మిడి గోవిందరాజులు తెలిపారు. గ్రామంలో రైతులక డోర్ డోర్ తిరిగి అవగాహన కల్పించామన్నారు.వసంత వాడ గ్రామంలో 924 పశుసంపద ఉందని,వర్షాకాలంలో పశువులకు గొంతునొప్పి వ్యాధి రాకుండా టీకాలు వేస్తున్నామన్నారు.పశువులకు టీకాలు వేయడం వల్ల ఇమ్యూనిటీ పెరిగి పశు వులు వ్యాధుల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉంటాయన్నారు.గాలి కుంటు వ్యాధితో పాటు బ్రూ సెల్లా వాధి నివారణ టీకాలు 4 నెలలు నుంచి 8 నెలల వయసున్న పెయ్య దూడలకు వెస్తున్నట్లు తెలిపారు.జీవాలలో గాలికుంటు వ్యాధి నివారణకు ప్రతి ఆరు నెలలకు ఒక సారి టీకాలు వేయాల్సి ఉంటుందన్నారు.రైతులు సరైన సమయంలో టీకాలు టీకాలు వేయించడం వల్ల జీవాలు ఆరోగ్యంగా ఉంటాయన్నారు

# కూటమి ప్రభుత్వం విజయోత్సవ సభను విజయవంతం చేయాలి

**సభా ప్రాంగణాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి**



**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, జూన్ 16:**కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ నెల 18న రంపచోడవరం ప్రభుత్వ కళాశాల ప్రాంగణంలో నిర్వహించనున్న విజయోత్సవ సభను పార్టీ శ్రేణులు విజయవంతం చేయాలని రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్, ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి పిలుపునిచ్చారు. మంగళవారం రంపచోడవరంలో పర్యటించిన ఎమ్మెల్యే సభా ప్రాంగణాన్ని పరిశీలించి ఏర్పాట్లపై అధికారులకు, పార్టీ నాయకులకు పలు సూచనలు చేశారు. సభకు హాజరయ్యే ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని వసతులు కల్పించాలని, కార్యక్రమాన్ని సమష్టిగా విజయవంతం చేయాలని సూచించారు.కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తైన సందర్భంగా నిర్వహిస్తున్న ఈ విజయోత్సవ సభకు పార్టీ కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పెంటపాటి అనంత మోహన్, ఏఎంసీ వైస్ చైర్మన్ సలాది బాపిరాజు, అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షుడు అడబాల బాపిరాజు, ఎస్టీ విభాగం నాయకులు, జనసేన ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యులు విద్య, వ్యాపార రంగాల్లో రాణించాలి





- గ్రామ స్థాయి నుంచి సంఘాలను బలోపేతం చేయాలి
- చిన్ని రామ సత్యనారాయణ

**అమలాపురం, పెన్ పవర్, జూన్ 16:** కోనసీమ జిల్లా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అమలాపురంలో నిర్వహించిన ఈసీ సమావేశంలో ఆర్యవైశ్య మహాసభ గౌరవాధ్యక్షుడు చిన్ని రామ సత్యనారాయణ పాల్గొని సంఘ అభివృద్ధి, విద్యా పురోగతి, వ్యాపార రంగంలో మార్పులు తదితర అంశాలపై ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్యవైశ్యులు అందరూ ఐక్యంగా ఉంటూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాలానుగుణంగా వ్యాపార విధానాలను మార్చుకోవడంతో పాటు విద్యా రంగంలోనూ పురోగతి సాధించాలని సూచించారు. యువత ఉన్నత విద్యను అభ్యసించి ఐఏఎస్, ఐపీఎస్, ఐఆర్ఎస్, డాక్టర్లు, చార్టర్డ్ అకౌంటెంట్లుగా ఎదిగి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.విద్య, వైద్య, వాణిజ్య రంగాల్లో ఆర్యవైశ్యులు మరింతగా రాణించాలని, సమాజంలోని ఎవరికైనా కష్టం వచ్చినప్పుడు అందరూ కలిసి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. గ్రామ స్థాయి నుంచి ఆర్యవైశ్య సంఘాలను బలోపేతం చేసి సామాజిక సేవా కార్యక్రమాలను విస్తృతం చేయాలని సూచించారు.అలాగే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామం నుంచి ఆర్యవైశ్యులు పోటీ చేసి విజయాలు సాధించడం ద్వారా తమ సత్తా చాటాలని ఆయన పేర్కొన్నారు.కోనసీమ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వాకచర్ల గుప్తా ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు బత్తుల సత్తిబాబు, ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొండబాబు, జిల్లా కార్యదర్శి బచ్చు ప్రభాకర్, కోశాధికారి సుక్కు ప్రసాద్, వాణిజ్య విభాగం ప్రతినిధి నల్లమిల్లి సుబ్బారావుతో పాటు కోనసీమ జిల్లాకు చెందిన పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

# కచ్చాడ్రైయిన్‌లలో మురుగు ఇళ్లముందు తిష్ట





**ఏలూరు జూన్ 16 పెన్‌పవర్ :** ప్రభుత్వం ఎంతగా అవగాహన కల్పిస్తున్నా,స్వచ్ఛ పథం పేరుతో ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నా క్షేత్రస్దాయిలో పారిశుధ్యం మెరుగు పడడంలేదు.పెదపాడు మండలం తోటగూడెం గ్రామంలో వీధుల వెంబడి డ్రైన్లలో వ్యర్దాలు పడేస్తున్నారు.ఫలితంగా దుర్గంధం దోమల బెడదతో ప్రజలు అల్లాడుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు.గ్రామంలో అంతర్గత వీధులలో డ్రైన్లు మురుగు పేరుకుని రోడ్లపై ప్రవహిస్తోంది.ప్రత్యేక అధికారి పర్యవేక్షణ లేక పోవడంతో కాలువలు శుభ్రపరచేందుకు పంచాయితీ సిబ్బంది కాలువలు శుభ్ర పరిచేందుకు ఎలాంటి చర్యలు చేపట్టక పోవడంపై విమర్శలు వ్యక్తమౌతున్నాయి.పంచాయితీ అధికారులు మురుగు పేరుకుపోతున్నా పట్టించుకోవడం లేదని స్దానిక పంచాయితీ కార్యాలయం రామాలయం ఎదురువీధితో సాటు,పలు వీధులలో మురుగు నీరు రోడ్లపై పరిగెడుతున్నా అధికారులు పట్టించుకోక పోవడంతో ప్రజల నుండి విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

## చదువుకుంటేనే ఏదైనా సాధ్యం టిడిపి యువ నాయకుడు గల్లా రాము.



**గోకవరం పెన్ పవర్ జూన్ 16:-** – కులమత వివక్ష లేకుండా ప్రతి ఒక్కరూ చదువుకుని విజ్ఞానవంతులు అయితేనే ఏదైనా సాధించగలమని తెలుగుదేశం పార్టీ యువజన నాయకుడు గల్లా రాము విద్యార్థిని విద్యార్థులతో అన్నారు. మండలంలోని గాదెలపాలెం గ్రామం ఎంపీపీ స్కూల్లో మంగళవారం ఆయన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా మిత్ర కిట్లు పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ స్నేహపూర్వకమైన వాతావరణంలో ఉపాధ్యాయులు పాటాలను చక్కగా అర్థం చేసుకుని చక్కని ఉత్తమ పౌరులుగా తయారవ్వాలని తద్వారా మన గ్రామానికి మీ తల్లిదండ్రులకు చదువు చెప్పిన గురువులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన కోరారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యామిత్ర కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయుడు కొత్తపల్లి నాగభూషణం మరియు తల్లిదండ్రుల కమిటీ సభ్యులు విద్యార్థుల తల్లిదండ్రులు హాజరయ్యారు.

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
'ఐదు రోజులకు'
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి'
93948 55244
షరతులు వర్తిస్తాయి

# జాబ్ కార్డుదారులకు 125 రోజుల ఉపాధి కల్పించాలి





- లక్ష్యాల సాధనలో నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు
- పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్

**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, జూన్ 16:**పోలవరం జిల్లాలో ఉపాధి హామీ పథకం జాబ్ కార్డులు కలిగిన ప్రతి కుటుంబానికి 125 రోజుల ఉపాధి కల్పించడం సంబంధిత అధికారుల బాధ్యత అని జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ స్పష్టం చేశారు. మంగళవారం రంపచోడవరం ఐటీడీఏ సమావేశ మందిరంలో 12 మండలాల ఎంపీడీవోలు, ఏపీవోలు, ఇరిగేషన్ ఇంజినీర్లు, జూనియర్ ఇంజినీర్లు, టెక్నికల్ అసిస్టెంట్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు.జిల్లాలో మంజూరైన ఉపాధి హామీ పనులను కార్యాచరణ ప్రణాళిక ప్రకారం సకాలంలో పూర్తి చేయాలని, జాబ్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి ఏడాదిలో కనీసం రూ.30 వేల ఆదాయం వచ్చేలా ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆదేశించారు. జలధార, జలహారతి కార్యక్రమాల కింద మంజూరైన పనులను జూన్ 30 నాటికి వంద శాతం పూర్తి చేయాలని సూచించారు.ఫీడర్ ఛానల్ పనులను వేగవంతం చేయడంతో పాటు ప్రతి మండలానికి మంజూరైన రెండు మోడల్ ట్యాంకుల్లో కనీసం ఒకదాన్ని ఆదర్శంగా అభివృద్ధి చేయాలని చెప్పారు. జిల్లాలో రూ.190 కోట్ల వ్యయంతో ప్రజలకు ఉపయోగపడే వివిధ అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు.ఈ ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పథకం ద్వారా 5 వేల ఎకరాల్లో పండ్ల తోటలు, 9 వేల ఎకరాల్లో వివిధ రకాల మొక్కల పెంపకం చేపట్టనున్నట్లు వెల్లడించారు. జూన్ 26 నుంచి విస్తృత స్థాయిలో మొక్కల నాటే కార్యక్రమం ప్రారంభమవుతుందని, ప్రతి పాఠశాలలో హరిత వాతావరణం ఏర్పడేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లాలో భూగర్భ జలాల పెంపునకు జలధార కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని, ప్రతివారం పనుల పురోగతిపై సమీక్ష నిర్వహిస్తామని తెలిపారు. లక్ష్యాల సాధనలో నిర్లక్ష్యం వహించిన అధికారులు, సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ సమావేశంలో డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ ఏ. నాగమహేశ్వరరావు, వివిధ మండలాల ఎంపీడీవోలు, ఏపీవోలు, టెక్నికల్ అసిస్టెంట్లు, జూనియర్ ఇంజినీర్లు తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి





**✸ అసోసియేషన్ ఎన్నికలకు అనుమతి ఇవ్వాలని కలెక్టర్‌కు విజ్ఞప్తి**

**గంగవరం రంపచోడవరం, పెన్ పవర్, జూన్ 16:** కొత్తగా ఏర్పడిన పోలవరం జిల్లాలో రెవెన్యూ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంతో పాటు ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా, డివిజన్, కలెక్టరేట్ కమిటీల ఎన్నికల నిర్వహణకు అనుమతి ఇవ్వాలని ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ ఆడహక్ కమిటీ ప్రతినిధులు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్‌ను మంగళవారం కలసి కోరారు.ఆడహక్ కమిటీ చైర్మన్ ఎస్.కె. ఫయాజ్ భాష (జిలాని) నాయకత్వంలో కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లాలో రెవెన్యూ ఉద్యోగులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా అసోసియేషన్ జిల్లా కమిటీతో పాటు రంపచోడవరం, చింతూరు డివిజన్ కమిటీలు మరియు కలెక్టరేట్ కమిటీల ఎన్నికల నిర్వహణకు అనుమతి ఇవ్వాలని కోరారు.అదేవిధంగా ఈ నెల 20వ తేదీన నిర్వహించనున్న "రెవెన్యూ డే" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఆడహక్ కమిటీ చైర్మన్ ఫయాజ్ భాష మాట్లాడుతూ, రాష్ట్ర అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్‌ను కలిసి ఉద్యోగుల సమస్యలు, అసోసియేషన్ ఎన్నికల అంశాలను ప్రస్తావించినట్లు తెలిపారు. కమిటీ ఎన్నికల నిర్వహణ, ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై కలెక్టర్ సానుకూలంగా స్పందించి తగిన హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు.
అసోసియేషన్ భవన నిర్మాణానికి అవసరమైన స్థల సేకరణ చేపట్టాలని, నిర్మాణానికి సహకరిస్తామని కలెక్టర్ సూచించినట్లు తెలిపారు. జిల్లాలో రెవెన్యూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం తరఫున పూర్తి సహకారం అందిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చినట్లు చెప్పారు. త్వరలోనే జిల్లా, డివిజన్ కమిటీల ఎన్నికలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.జిల్లా కలెక్టర్‌ను కలిసిన వారిలో తహసీల్దార్ బాలాజీ, అడహక్ కమిటీ సభ్యులు ఎం.ఎస్. వెంకటేష్, టి. లక్ష్మణరావు, ఆర్. మహాలక్ష్మణరావు, పాల్ అలెగ్జాండర్‌తో పాటు పలువురు రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజల అభిమాని పుట్టినరోజు వేడుకలు



**సీతానగరం, పెన్ పవర్, :16జూన్:**సీతానగరం మండలం రఘదేవపురం గ్రామానికి చెందిన పుక్కాల శ్రీను తమకు ఓటు హక్కు వచ్చిన అప్పటినుండి తెలుగు దేశం పార్టీ అంటే ఎనలేని అభిమానం ఒంటి మీద పసుపు రంగు చొక్కా లేకుండా బయటకు రారు. ప్రస్తుతం తెలుగుదేశం పార్టీలో సోషల్ మీడియా కన్వీనర్ గా పనిచేస్తున్నారు. కుటుంబ పోషణకు ఉపాధి హామీ కూలీగా ఉన్నారు. మంగళవారం ఆయన పుట్టినరోజు వేడుకలను సహచర కూలీలు పని పూర్తి చేసుకున్న తర్వాత గ్రామంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద చేరి వినూత్న రీతిలో వేడుకలు చేశారు. అనంతరం శీనుకు ఉపాధి హామీ కూలీలు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేశారు తెలుగుదేశం పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ గా ఉన్న శీను పుట్టినరోజు వేడుకలు ఎన్టీఆర్ విగ్రహం వద్ద చేసుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.

# నాచుకుంటలో స్వచ్ఛరథం పనితీరును ప్రత్యక్షంగా వివరించిన ఎంపీడీవో జి.ఆర్. మనోజ్



**పెన్ పవర్ -- ఉంగుటూరు, జూన్ 16**
ఉంగుటూరు మండలం నాచుకుంట గ్రామంలో స్వచ్ఛరథం పనితీరును ఎంపీడీవో జి.ఆర్. మనోజ్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల సమీప ప్రాంతాన్ని తనిఖీ చేసిన ఆయన, విద్యార్థులను బయటకు పిలిపించి స్వచ్ఛరథం ఎలా పనిచేస్తుందో ప్రత్యక్షంగా వివరించారు.
అనంతరం పాఠశాలలో నిరుపయోగంగా ఉన్న ప్లాస్టిక్ వస్తువులు, అట్టపెట్టెలను సేకరించాలని విద్యార్థులకు సూచించారు. వెంటనే విద్యార్థులు పాఠశాల ఆవరణలో, తరగతి గదుల్లో ఉన్న ప్లాస్టిక్ వస్తువులు, అట్టపెట్టెలను సేకరించి స్వచ్ఛరథం నిర్వాహకుడికి అందజేశారు. నిర్వాహకుడు వాటి బరువును తూచి, నిర్ణయించిన ధర ప్రకారం విద్యార్థులకు పెన్నులు, పెన్సిళ్లు, పెన్సిల్ చెక్కుకునే పరికరాలను అందజేశారు. దీంతో విద్యార్థులు ఉత్సాహం వ్యక్తం చేస్తూ, తమ ఇళ్ల వద్ద ఉన్న నిరుపయోగ వస్తువులను కూడా సేకరించి స్వచ్ఛరథం వచ్చినప్పుడు అందజేస్తామని తెలిపారు.
స్వచ్ఛరథం పనితీరును ప్రత్యక్షంగా వివరించిన ఎంపీడీవోకు విద్యార్థులు, స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. గ్రామంలో స్వచ్ఛరథం క్రమం తప్పకుండా వస్తుండటం పట్ల గ్రామస్తులు సంతృప్తి వ్యక్తం చేశారు.

# ఆశ్రమ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించాలి

**కేజీబీవీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ దినేష్ కుమార్**





**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, జూన్ 16:**పోలవరం జిల్లాలోని ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతి, ఆహార సౌకర్యాలు కల్పించడం ఉపాధ్యాయులు, సంబంధిత అధికారుల బాధ్యత అని జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ పేర్కొన్నారు.మంగళవారం రంపచోడవరంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ)ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల హాజరు, ప్రవేశాలు, భోజన నిర్వహణకు సంబంధించిన రిజిస్టర్లు, స్టాక్ రూమ్‌ను పరిశీలించారు. అలాగే తరగతి గదులు, వంటశాల, మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యాలను తనిఖీ చేశారు.విద్యార్థినులతో నేరుగా మాట్లాడిన కలెక్టర్ వారి విద్య, ఆరోగ్యం, వసతి సౌకర్యాలపై ఆరా తీశారు. ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే పాఠశాల సిబ్బంది దృష్టికి తీసుకురావాలని సూచించారు. గత విద్యా సంవత్సరంలో హాజరు పరిస్థితుల గురించి కూడా విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజన సమయంలో విద్యార్థినులతో కలిసి భోజనం చేసిన కలెక్టర్, ఆహారం నాణ్యత, రుచి, పరిశుభ్రతపై అభిప్రాయాలు సేకరించారు. విద్యార్థులకు అందించే ఆహారం పోషక విలువలతో ఉండేలా చూడాలని, ప్రభుత్వం నిర్దేశించిన మెనూను తప్పనిసరిగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, మరుగుదొడ్ల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ చూపడం, విద్యార్థులకు వేడివేడి ఆహారం అందించడం, బోధనను సులభంగా అర్థమయ్యేలా నిర్వహించడం వంటి అంశాలపై ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫాంలు, ఇతర విద్యా సామగ్రి అందిందా లేదా అనే విషయాన్ని కూడా పరిశీలించారు.ఈ తనిఖీలో జిల్లా విద్యాశాఖ అధికారి జి. శ్రీరామ్ మూర్తి, డీఎంహెచ్‌వో డాక్టర్ పి. సరిత, మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అదృశ్యమైన యువతి ఆచూకీ లభ్యం



**సీతానగరం, పెన్ పవర్, :16జూన్ :**అదృశ్యమైన యువతి ఆచూకీ లభ్యం చాకచక్యంగా కేసులు చేదించిన పోలీసులు సీతానగరం మండలంలోని రఘదేవపురం గ్రామానికి చెందిన ఉమా శ్రీవాణి ( 25)అనే యువతి దృశ్యమైన కేసును చేదించిన ఎస్సై ఎల్.శ్రీను మంగళవారం తెలిపారు. అదే గ్రామానికి చెందిన ఆనంద్ అనే యువకుడు ఆమేతో ప్రేమలో ఉన్నట్లు గుర్తించామని విచారణ చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.వీరి ఆచూకీ సాంకేతిక పరిజ్ఞానం ద్వారా తెలుసుకుని పట్టుకున్నామన్నారు.

# సచివాలయంలో సేవలు నిల్ పట్టించుకోని అధికారులు




**సీతానగరం, పెన్ పవర్, :16 జూన్ :**ప్రభుత్వ ఎంతో ప్రతిష్టాత్మకంగా పేద ప్రజలకు సేవలు అందించాలని ఉద్దేశాన్ని సచివాలయ సిబ్బంది పంచాయతీ కార్యదర్శి పక్కదారి పట్టిస్తున్నారు.మండలంలోని సింగవరం గ్రామ సచివాలయం లో డిజిటల్ అసిస్టెంట్ గత కొన్ని రోజుల నుండి సెలవులో ఉండడంతో క్యాస్ట్ ఇన్కమ్ ఇతర సేవలకు ప్రజలు సచివాలయాల చుట్టూ తిరగవలసిన పరిస్థితి ఏర్పడింది. ప్రజల సమస్యలు పరిష్కరించే అధికారులే కరువయ్యారని సచివాలయాల చుట్టూ ఎన్నిసార్లు తిరిగిన పొంతన లేని సమాధానం ఇస్తున్నారని ప్రజలు వాపోతున్నారు.డిజిటల్ అసిస్టెంట్ విధులకు రావడంలేదని ఎంపీడీవో యం. భారతి వివరణ కోరగా సెలవులో ఉన్నారని తెలిపారు. ప్రజలకు సేవలు ఎలా అని కోరగా వంగలపూడి డిజిటల్ అసిస్టెంట్ వద్దకు వెళ్ళమని తెలిపారు. సింగవరం గ్రామ సచివాలయంలో అధికారులు తీరు చాలా దారుణంగా ఉన్నాయని. ఉన్నతాధికారులు స్పందించి వెంటనే ఇన్చార్జ్ డిజిటల్ అసిస్టెంట్ ను నియమించాలని ప్రజలు కోరుతున్నారు.

# పన్నుల వసూళ్లపై విస్తృత ప్రచారం చేయాలి





**పెన్ పవర్ ఉంగుటూరు: జూన్ 16:**తడి, పొడి చెత్త సేకరణతో గ్రామ పంచాయతీల ఆదాయం పెంచాలి
బాదంపూడిలో పర్యటించిన జిల్లా పంచాయతీ అధికారి జీవీకే మల్లిఖార్జునరావు
గ్రామాల్లో పన్నుల వసూళ్లపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ప్రజల్లో అవగాహన కల్పించేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని పంచాయతీ అభివృద్ధి అధికారులకు జిల్లా పంచాయతీ అధికారి జీవీకే మల్లిఖార్జునరావు ఆదేశించారు.
మంగళవారం ఆయన ఉంగుటూరు మండలం బాదంపూడి గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణ శాలను పరిశీలించి, చెత్త ద్వారా సేంద్రియ ఎరువు తయారీ విధానాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.
గ్రామంలో పర్యటించిన ఆయన పారిశుద్ధ్య కార్మికులు తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరిస్తున్న తీరును స్వయంగా పరిశీలించారు. గృహిణులతో మాట్లాడిన ఆయన చెత్తను బహిరంగ ప్రదేశాల్లో వేయకుండా చెత్త సేకరణ వాహనం వచ్చినప్పుడు మాత్రమే అందజేయాలని సూచించారు.
అనంతరం సచివాలయం, స్వర్ణ గ్రామ పంచాయతీ కార్యాలయాలను సందర్శించి ఉద్యోగుల హాజరు నమోదులను తనిఖీ చేసి పలు సూచనలు చేశారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న నిధులతో పాటు ప్రజలు కూడా సకాలంలో పన్నులు చెల్లించి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు. తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి వాటి ద్వారా ఆదాయ వనరులను పెంపొందించుకోవాలని సూచించారు. ప్రజల సహకారంతో గ్రామ సుపరిపాలన, అభివృద్ధి కార్యక్రమాలు నిరాటంకంగా కొనసాగుతాయని ఆయన పేర్కొన్నారు.

# రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు పోలవరం జిల్లా నుంచి ఐదుగురు ఎంపిక



**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, జూన్ 16:**అంతర్జాతీయ యోగా దినోత్సవం--2026 సందర్భంగా నిర్వహిస్తున్న "యోగాంధ్ర" కార్యక్రమంలో భాగంగా పోలవరం జిల్లా నుంచి ఐదుగురు యోగా సాధకులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు నోడల్ అధికారి, జాయింట్ కలెక్టర్ సూరపాటి ప్రశాంత్ కుమార్ తెలిపారు.మంగళవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి ఎంపిక ప్రక్రియలో మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన 18 మంది పోటీదారులలో ఉత్తమ ప్రతిభ ప్రదర్శించిన ఐదుగురిని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు ఆయన వెల్లడించారు.జూనియర్ బాలుర విభాగంలో ఎం. కోమరం శ్రీనివాస్ రామ్ సుసంత్ దొర (దేవీపట్నం), జూనియర్ బాలికల విభాగంలో కోర్సా సింధు (దేవీపట్నం), యువజన మహిళల విభాగంలో తొండం జ్యోతి (చింతూరు), యువజన పురుషుల విభాగంలో పల్లబ్ బాల ప్రసాద్ రెడ్డి (మారేడుమిల్లి), సీనియర్ విభాగంలో జి. జగన్నాథరావు (మారేడుమిల్లి) రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.

అమరావతిలోని గుంటుపల్లి డాన్ బోస్కో స్కూల్‌లో జూన్ 18 నుంచి 20 వరకు రాష్ట్ర స్థాయి పోటీలు జరగనున్నాయని ఆయుష్ సమన్వయ అధికారి డా. మనోహర్ తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబర్చి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని జాయింట్ కలెక్టర్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడాశాఖ అధికారి, యోగా కోచ్‌లు కె. బాపిరాజు, కె. పోతురాజు, ఆయుష్ వైద్యులు డా. చైతన్య, డా. రేష్మా సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 18న ప్రభుత్వ పాలన రెండేళ్ల విజయోత్సవం

- జూనియర్ కళాశాల మైదానంలో ప్రత్యేక కార్యక్రమం
- కలెక్టర్ దినేష్ కుమార్



**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, జూన్ 16:** ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్ర ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా జూన్ 18న రంపచోడవరం జూనియర్ కళాశాల మైదానంలో ప్రత్యేక విజయోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ తెలిపారు.మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్‌తో పాటు వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు.ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖల సేవలు, పథకాలపై ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందిన వారి విజయగాథలను కూడా ప్రదర్శించనున్నట్లు పేర్కొన్నారు. ప్రజలకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడంతో పాటు అర్హులైన వారికి అవసరమైన సేవలు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారుల సమక్షంలో కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. జూన్ 18న జరిగే ఈ విజయోత్సవ కార్యక్రమానికి ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన పొందాలని కలెక్టర్ దినేష్ కుమార్ కోరారు.

# ఓటు హక్కు వెరిఫికేషన్



**కూనవరం,పెన్ పవర్,జూన్ 16.**ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్క ఓటర్ తప్పనిసరిగా ఓటర్ డిస్ట్రిబ్యూషన్ దరఖాస్తును తీసుకొని ప్రతి ఒక్కరు పూర్తి చేయాలని మండల తాసిల్దార్ ధర్మేందర్ తెలిపారు.మండల కేంద్రంలో బూత్ నెంబర్ 324 లో ఓటు హక్కు కలిగిన వారి ఇంటింటికి వెళ్లి ఎస్ఐఆర్( స్పెషల్ ఇంటెవ్స్ రివిజన్)ఈఎఫ్ దరఖాస్తును తాసిల్దార్ ధర్మేందర్,కూనవరం గ్రామ శాఖ అధ్యక్షులు హెచ్ రవి ఓటు ఫారమ్స్ ని పంపిణీ చేశారు.తాసిల్దార్ మాట్లాడుతూ ఓటు హక్కు వెరిఫికేషన్ మండలం మొత్తం చేయడం జరుగుతుందని, ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ బిఎల్ఓ బిఎల్ఏ దరఖాస్తుకు పాస్పోర్ట్ సైజ్ కలర్ ఫోటో,ఆధార్ కార్డు,వైట్ రేషన్ కార్డ్, పట్టా పాస్ పుస్తకం ఉంటే జిరాక్స్ దరఖాస్తుకు జత చేయాలని తెలిపారు.

# వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామివారి తృతీయ వార్షికోత్సవ మహోత్సవాలు





**గంగవరం/ రంపచోడవరం, పెన్ పవర్, జూన్ 16:**రంపచోడవరం మండలం ఐ. పోలవరంలోని తిరుమల తిరుపతి దేవస్థానముల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గోవింద గిరి శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆలయంలో తృతీయ వార్షికోత్సవ మహోత్సవాలు సోమవారం అత్యంత వైభవోపేతంగా నిర్వహించబడ్డాయి.

ఉదయం 9 గంటల నుంచి విశ్వక్సేన పూజ, పుణ్యాహవాచనం, హోమం, 108 కలశాలతో స్నపన తిరుమంజనం, ఆచార్య బహుమానం కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం సాయంత్రం శ్రీ స్వామివారి కళ్యాణోత్సవం, మాడవీధి ఉత్సవం ఘనంగా నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.ఈ కార్యక్రమాలను తిరుమల తిరుపతి దేవస్థానముల ఆగమ సలహాదారు డా. పరాశరం భావనారాయణాచార్యులు, కంకణ భట్టర్ డా. తూమాటి బ్రహ్మాచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆలయ అర్చకులు పార్థు స్వామి, మణికంఠ స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.టెంపుల్ ఇన్‌స్పెక్టర్ అంచూరి శిరీష ఆధ్వర్యంలో మహోత్సవాలకు అవసరమైన ఏర్పాట్లు చేపట్టగా, పరిసర గ్రామాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. తమ ప్రాంతంలో తిరుమల తిరుపతి దేవస్థానములు శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆలయాన్ని నిర్మించి ఇలాంటి ధార్మిక కార్యక్రమాలను నిర్వహించడం ఆనందదాయకమని భక్తులు హర్షం వ్యక్తం చేశారు.భక్తుల గోవింద నామస్మరణల మధ్య నిర్వహించిన ఈ మహోత్సవాలు ఆధ్యాత్మిక వాతావరణంలో విజయవంతంగా ముగిశాయి.

02
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
శుభాకాంక్షలు యాడ్స్
కేవలం
యాడ్ 300/-
'పోస్టుకార్డు సైజు '
'పొ. 12 సెం.మీ, వె.16 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం







- పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలే లక్ష్యం
- మాజీ ఎంపీపీ డాక్టర్ తీగల ప్రభ

**గంగవరం, పెన్ పవర్, జూన్ 16:**పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గంగవరం మండలం ఆముదాలబంద గ్రామంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్లు మాజీ ఎంపీపీ డాక్టర్ తీగల ప్రభ తెలిపారు.ఎన్టీఆర్ ట్రస్ట్ చైర్‌పర్సన్ నారా భువనేశ్వరి ఆదేశాల మేరకు ట్రస్ట్ ప్రతినిధులు శ్రీకాంత్, కందుల సాయి, కుంజం రామకృష్ణ దొర ఆధ్వర్యంలో లోతట్టు గ్రామాల్లో ఈ వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. బయటకు వెళ్లి వైద్యం చేయించుకోలేని గ్రామీణ ప్రజలకు వైద్య సేవలు అందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు.గంగవరం మండలంలో ఈ నెలలో ఏడు గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించేందుకు షెడ్యూల్ రూపొందించినట్లు తెలిపారు. ఆముదాలబందలో నిర్వహించిన శిబిరంలో వైద్యులు రోగులను పరీక్షించి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బిజెపి జిల్లా ఎస్టీ మోర్చా కార్యదర్శి కుంజం వెంకటేశ్వర్లు దొర, కుంజం కృష్ణమూర్తి, కుంజం రామకృష్ణ, డాక్టర్ నిఖిత్, జీఎన్ఎం చిట్టి, ఫార్మసిస్ట్ స్వర్ణ, ఎన్టీఆర్ ట్రస్ట్ సిబ్బంది నాని, ఆశా వర్కర్ పి. చంద్రకళతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

# గిరిజన మనోభావాలను దెబ్బతీసిన 'పెద్ది' సినిమా బాన్ చేయాలి

### ఆదివాసీ నేత డా. పరిశిక అప్పన్న బాబు డిమాండ్



**గంగవరం, పెన్ పవర్, జూన్ 16:** ఇటీవల విడుదలైన 'పెద్ది' సినిమాలో గిరిజన జాతిని కించపరిచే విధంగా సంభాషణలు ఉన్నాయని, వెంటనే వాటిని తొలగించి గిరిజనులకు చిత్ర బృందం బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆదివాసీ నేత డా. పరిశిక అప్పన్న బాబు డిమాండ్ చేశారు.మంగళవారం ఆయన మాట్లాడుతూ, సినిమాలో పలుమార్లు వినిపించిన "కొండ నా కొడకా" అనే పదప్రయోగం యావత్ గిరిజన సమాజాన్ని అవమానించే విధంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి పదాలు గిరిజనుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీస్తాయని పేర్కొన్నారు.చిత్ర బృందం వెంటనే స్పందించి అభ్యంతరకర సంభాషణలను తొలగించి గిరిజన సమాజానికి క్షమాపణ చెప్పాలని ఆయన కోరారు. లేనిపక్షంలో చిత్ర నిర్మాతలు, దర్శకులు మరియు సంబంధిత వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసులు నమోదు చేయించి, సినిమా నిషేధం కోసం న్యాయపోరాటం చేపడతామని హెచ్చరించారు.సినిమాలు సమాజానికి స్ఫూర్తినిచ్చేలా, సానుకూల సందేశాలు అందించేలా ఉండాలని, ఏ జాతి, వర్గం లేదా సమాజాన్ని కించపరిచే విధంగా చిత్రీకరించకూడదని ఆయన సూచించారు. గిరిజనుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే అంశాలపై ప్రభుత్వం, సెన్సార్ బోర్డు కూడా తగిన చర్యలు తీసుకోవాలని డా. అప్పన్న బాబు కోరారు.

# ప్రారంభం అయిన నుండి డయోరియా వ్యాధి పై ప్రసార కార్యక్రమాలు.



**గోకవరం పెన్ పవర్ జూన్ 16 :**-డయేరియా వ్యాధి పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని కోరుతూ 15 రోజుల పాటు అన్ని గ్రామాలలోనూ ప్రసార కార్యక్రమాలు ప్రారంభించమని జి. కొత్తపల్లి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డా. తిరన్, డా. నిఖిత తెలిపారు. మండలం లోగల ఆయా గ్రామాలలో డయోరియా నివారణా ప్రచార కార్యక్రమాలు జూన్ 16 నుండి అనగా మంగళవారం జులై'31 వరకూ వైద్య సిబ్బంది ఇంటింటికీ తిరిగి డయోరియా కేసులను గుర్తించి వైద్య చికిత్స చేస్తారని తెలిపారు. 0-5 సం.పిల్లలకు ఓ. ఆర్.ఎస్ ప్యాకెట్స్ పంపిణీ మరియు ఓ.ఆర్.ఎస్. ద్రావణమును తయారు చేయువిధానం,జింక్ టాబ్లెట్స్ అవశ్యకత గురించి సిబ్బందితెలియజేస్తారని మరియు తీవ్ర విరోచనాలు తో బాధపడు పిల్లలను అవసరమైతే ఆసుపత్రికి రిఫర్ చేయాలని తెలిపారు. జులై 1నుండి జులై 7వరకూ పాఠశాలలు సందర్శించి విద్యార్థులు సిబ్బందికి చేతులు పరిశుభ్రత సురక్షిత నీరు, పోషకాహారం పై అవగాహన కల్పిస్తారని తెలిపారు. అంగన్వాడీ సెంటర్స్ లో జరిగే వి.హెచ్. ఎన్.డి కమిటీ సమావేశాలలో డయోరియా నివారణా జాగ్రత్తలు త్రాగునీటి పరిశుభ్రత గురించి తెలపాలన్నారు. మంగళవారం గోకవరం -4సెంటర్ డయోరియా నివారణ, చికిత్స కొరకు అవగాహనా కార్యక్రమం నిర్వహించామని అన్నారు.ఈకార్యక్రమం లో హెచ్.వి. రాజేశ్వరి,మోనిక,ఏ.ఎన్.ఎమ్ లు విశ్వనాధం,వేదకుమారి బాపనమ్మ ఎమ్.పి.హెచ్.ఏ పవన్, ఆశాలు రాజేశ్వరి,నాగమణి,నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# నిజంతెలుసుకోకుండా ఒక మహిళపై ఆరోపణలు చేయడం తగునా



**వి.ఆర్.పురం పెన్.పవర్.జూన్.16:**ఎంఆర్పీఎస్ జాతీయ పొలిట్ బ్యూరో సభ్యుడు ఒక ఆడియో వాయిస్ విడుదల చేస్తూ బీసీ కాలనీ కి చెందిన అలివేలు పై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామ ని,దళిత సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ముద్దా. పిచ్చయ్య అన్నారు.మండల కేంద్రంలోని వి.ఆర్.పురం బీసీ కాలనీ లోని మాదిగ పల్లెలోతలెత్తిన వివాదాన్ని సానుకూలంగా పరిష్కరించే ఉద్దేశంతో దళిత సంక్షేమ సంఘం ప్రతినిధులు మంగళవారం ఇక్కడికి చేరుకొని,ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.నిజంతెలుసుకోకుండా ఒక మహిళపై ఆరోపణలు చేయడం తగునా?రాజకీయ ప్రయోజనాల కోసం ఎంఆర్పీఎస్ (ఎమ్మార్పీఎస్) సిద్ధాంతాలను పక్కన బెట్టి,స్వకులానికి చెందిన ఒక నిరుపేద మహిళను సామా జికంగా, ఆర్థికంగా వేధింపులకు గురిచేయడం అత్యంత సిగ్గుచేటని దళిత సంక్షేమ సంఘం నాయకులు తీవ్రఆగ్ర హం వ్యక్తం చేశారు. 32 ఏళ్ల ఉద్యమ నేపథ్యం ఉన్న ఒక జాతీయ స్థాయి నాయకుడు, క్షేత్రస్థాయి వాస్తవాలు తెలుసుకోకుండా, ఒక మహిళ అని కూడా చూడకుండా ఆమెను "మోసకారి" అని సంబోధించడం,సారా(గుడంబా) అమ్ముతోంది"అంటూ అపనిందలు వేసి పరువు బజారు కీడ్చడం దారుణమన్నారు.ఆమె సారా ఎక్కడ అమ్ము తుందో,ఎవరిని మోసం చేసిందో ఆయన ఇక్కడికి వచ్చి నిరూపించాలని,జాతీయ నేత హోదాలో ఉండి సమస్యను కూర్చోబెట్టి పరిష్కరించాల్సింది పోయి, స్థానిక వ్యక్తుల మాటలు విని తప్పుదోవ పడుతూ ఏకపక్ష ధోరణి తో వ్యవహరిస్తున్నారని, జాతీయ నాయకుడు మందకృష్ణ మాదిగతో ఫోటో దిగినంత మాత్రాన ఆమె ఎంఆర్పీఎస్ పేరుతో ఎక్కడైనా మోసాలకు పాల్పడిందా అని ప్రశ్నిం చారు. స్థానికంగా ఆశా వర్కర్‌గా పనిచేస్తున్న ఉంగు టూరు అలివేలు అనే దళిత మహిళ ఆర్థికంగా నిల దొక్కుకునేందుకు ఊరి చివరన ఒక చిన్న కిరాణా బడ్డీ కొట్టు నడుపుకుంటోందని నాయకులు తెలిపారు.అయి తే,కొంతమంది స్వార్థం కోసం అధికారులు ఆమె ఊళ్లో లేని సమయంలో,ముందస్తు సమాచారం కూడా ఇవ్వకుం డా ఆ కొట్టును కూల్చివేయడం దుర్మార్గమన్నారు.ఈ కార్యక్రమంలో బహుజన సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ఏ.వి.రావు,ఆంధ్రప్రదేశ్ స్టేట్ హ్యూమన్ రైట్స్ లీగల్ డైరెక్టర్,సీనియర్ న్యాయవాది ఆవులూరి సత్య నారాయణ, బహుజన గాయకులు నడిపింటి మధు కుమార్,అంబేద్కర్ యువజన సంఘం బాపట్ల జిల్లా అధ్యక్షులు ముంతలపల్లి. కిశోర్,తదితరులు పాల్గొన్నారు.

